## 157. (312)

### "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" యోహాను 3:16

పల్లవి: దేవుడు లోకమును యెంతో ప్రేమించెను అద్వితీయ కుమారుని అనుగ్రహించెను

1. ఎవరాయనను విశ్వసించెదరో నశింపక నిత్యజీవము పొందెదరు ॥దేవుడు॥
2. తన ప్రేమ యెంతో శాశ్వతమైనది రక్తము కార్చి ప్రాణమునిచ్చె॥దేవుడు॥
3. ప్రభువు పిలిచెను పాపులనెల్ల వచ్చినవారె కడుగబడెదరు ॥దేవుడు॥
4. తప్పిన వారిని వెదకుచున్నాడు వచ్చిన వారె ముక్తి పొందెదరు ॥దేవుడు॥
5. పాపముచేత చచ్చిన మిమ్ము ప్రభు కోరుచుండె జీవమునివ్వ ॥దేవుడు॥
6. నలిగిన మనస్సు కలిగిన వారె గొప్ప రక్షణను పొందెదరిలలో ॥దేవుడు॥
7. క్రొత్త జన్మమును ఎత్తనివారు ప్రవేశింపలేరు ప్రభు రాజ్యమందు ॥దేవుడు॥